జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట










# ఖాకీ అండతో 'ఇసుకసామ్రాజ్యం'..?

- -భూత్పూర్‌లో సాండ్ మాఫియా అరాచకాలు
- -ఫిర్యాదు చేసిన వారిపై బెదిరింపులు
- - ఎస్సై చంద్రశేఖర్‌పై అవినీతి ఆరోపణలు
- - వాగులు ఖాళీ.. పాతాళానికి చేరుతున్న భూగర్భ జలాలు




**మహబూబ్‌నగర్, మార్చి 16 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని భూత్పూర్ మండలంలో అక్రమ ఇసుక దందా మళ్లీ తలెత్తింది. స్థానికంగా సాండ్ మాఫియా అరాచకాలు రోజురోజుకు పెరుగుతుండగా, ఈ వ్యవహారంలో భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్ పాత్రపై కూడా తీవ్ర ఆరోపణలు -మిగతా 2లో..



# ఖురాన్ సందేశాలు స్ఫూర్తి వంతమైనవి

- - మహిళా విద్యపై కలెక్టర్ పిలుపు
- - మహిళ చదివితే కుటుంబం వెలుగొందుతుంది
- - మహబూబ్‌నగర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా




## హన్వాడ పోలీస్ స్టేషన్‌ను
# తనిఖీ చేసిన ఎస్పీ

- - ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం
- - రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాలపై అవగాహన పెంచాలి



మహబూబ్‌నగర్, మార్చి 16 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ దరావత్ జానకి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి మరియు స్టేషన్ నిర్వహణపై -మిగతా 2లో..

## నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను
# పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 16( ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద రూ.55 కోట్ల నిధులతో కొనసాగుతున్న నూతన కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ పనులను సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. అంతకు ముందు జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ప్రతీక్ జైన్ అక్కడి నుంచి నేరుగా కొత్త కలెక్టరేట్ భవన సముదాయం వద్దకు వెళ్లి ఇప్పటి దాకా -మిగతా 2లో..



# ఖాకీ అండతో 'ఇసుకసామ్రాజ్యం'..?

వినిపిస్తున్నాయి. పోలీసుల అండదండలతోనే ఇసుక మాఫియా బహిరంగంగా దోపిడీకి పాల్పడుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని పాతమొల్గర గ్రామ పరిధిలో ఉన్న వాగుల నుంచి పట్టపగలే భారీగా ఇసుకను తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణాపై దేవరకద్ర ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి గ్రామస్థులు సాక్ష్యాధారాలతో సహా ఫిర్యాదు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదని చెబుతున్నారు.

:: ఫిర్యాదులను బుట్టదాఖలు చేస్తున్నారా..?::


అక్రమ ఇసుక రవాణాపై వచ్చిన ఫిర్యాదులను భూత్పూర్ ఎస్సై చంద్రశేఖర్ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చినప్పటికీ, ఫిర్యాదులను పట్టించుకోకుండా బుట్టదాఖలు చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా 100 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసిన వారి వివరాలను ముందుగానే మాఫియాకు చేరవేస్తున్నారనే ఆరోపణలు కూడా గ్రామస్థులు చేస్తున్నారు. దీంతో ఫిర్యాదు చేసిన వారిపై మాఫియా గ్యాంగ్ బెదిరింపులకు దిగుతోందని వారు చెబుతున్నారు.

:: పాతాళానికి చేరుతున్న భూగర్భ జలాలు ::

పాతమొల్గర, కప్పేట ప్రాంతాల్లో భారీగా ఇసుక తవ్వకాల కారణంగా వాగులు ఖాళీ అవుతున్నాయి. ఫలితంగా భూగర్భ జలాలు క్రమంగా తగ్గిపోతుండటంతో చుట్టుపక్కల వ్యవసాయ బావులు, బోర్లు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయానికి ఆధారమైన నేలలు కూడా ఇసుక మాఫియా దోపిడీకి బలవుతున్నాయని వారు చెబుతున్నారు.

:: మాఫియా బెదిరింపులు ::

అక్రమ ఇసుక రవాణాపై ఫిర్యాదు చేసిన వారిని మాఫియా బహిరంగంగానే బెదిరిస్తున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. స్థానిక పోలీసుల అండ ఉందనే ధీమాతో మాఫియా సభ్యులు మరింతగా రెచ్చిపోతున్నారని వారు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో గ్రామస్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.



:: ప్రజావాణిలో ఫిర్యాదు ::

భూత్పూర్ మండల పరిధిలోని పాతమొల్గర గ్రామ శివారులో వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని కప్పేట మల్లేష్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటున్న రైతులపై దాడులకు పాల్పడుతున్నారని కూడా ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు స్పందించి భూత్పూర్ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ ఇసుక దందాపై సమగ్ర విచారణ జరిపించి, మాఫియాకు అండగా నిలుస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### ఖురాన్ సందేశాలు

## స్ఫూర్తి వంతమైనవి

మహబూబ్‌నగర్, మార్చి 16 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ పట్టణంలోని మదీనా మస్జిద్ ప్రాంతంలోని గాలిబ్ హాల్‌లో మెరాజ్ ఎడ్యుకేషన్ ఽ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల “సమాత్–ఏ–ఖురాన్” కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సందర్శించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మార్చి 12 నుండి 16 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముస్లిం మతానికి చెందిన పవిత్ర గ్రంథం ఖురాన్‌ను పఠించడం, దాని అర్థాన్ని వివరణ చేయడం ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముస్లిం సోదర సోదరీమణులకు, ముఖ్యంగా మహిళలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. కట్నం, బాల్య వివాహాలు, బాలికల నిరక్షరాస్యత వంటి సమస్యలు ఇంకా సమాజంలో కొనసాగుతున్నాయని పేర్కొంటూ, మహిళలు విద్యను సాధించి ఈ సమస్యలను అధిగమించాలని పిలుపునిచ్చారు.

ఒక కుటుంబంలో ఒక మహిళ విద్యావంతురాలైతే ఆ కుటుంబమంతా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్న కలెక్టర్, మహిళలు తాము చదువుకోవడమే కాకుండా ఇతరులను కూడా చదివించాలని సూచించారు. రంజాన్ మాసం ఐక్యత సోదరభావం, శాంతి, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆమె తెలిపారు. ఈ పవిత్ర నెలలో ఇఫ్తార్ విందుల

సందర్భంగా వివిధ మతాల ప్రజలు ఒకేచోట చేరి సౌహార్ద వాతావరణాన్ని పెంపొందించుకునే అవకాశం లభిస్తుందని అన్నారు.

కార్యక్రమం అనంతరం సమాత్–ఏ–ఖురాన్ కార్యక్రమంలో భాగంగా ఖురాన్ పఠనం విజయవంతంగా పూర్తి చేసిన వారికి జిల్లా కలెక్టర్ బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మెరాజ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ స్థాపకురాలు ఆయిషా తకియుద్దీన్, జేపీ దర్గా మాజీ వక్ఫ్ బోర్డు కార్యదర్శి సయ్యద్ తకియుద్దీన్, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు హాజీ, షార్జా నుండి వచ్చిన ఎన్‌ఆర్ఐ జేబా, ఫర్హతుల్లా, షఫీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



### హన్వాడ పోలీస్ స్టేషన్‌ను

## తనిఖీ చేసిన ఎస్పీ

సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నేరాల నియంత్రణలో పోలీసులు అప్రమత్తంగా ఉండి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్ ” కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని, హెల్మెట్ వినియోగం, అతివేగం నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

అలాగే మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, సమాజంపై పడే ప్రతికూల ప్రభావాల గురించి ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించాలని తెలిపారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. మహిళలు, పిల్లలు మరియు వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హన్వాడ సబ్‌ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

### నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను

## పరిశీలించిన కలెక్టర్



జరిగిన నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనుల గురించి ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆయన సూచించారు. భవన సముదాయ నిర్మాణ పనులతో పాటు బయట రోడ్లు, ఇతర పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రధాన రహదారికి కలెక్టరేట్ భవన సముదాయం వరకు మొరం మట్టి లెవెల్ చేయాల్సి ఉందని ఆర్ అండ్ బీ ఈ ఈ వెంకట రమణ కలెక్టర్ కు తెలిపారు. ఎస్టిమేట్ కంటే అదనంగా నిధులు అవసరం అవుతాయని అధికారులు కలెక్టర్ కు తెలపగా ముందే ఎస్టిమేట్ లో అదనపు నిధుల అవశ్యకతను పొందు పర్చాల్సి ఉండేదని ఆయన సూచించారు. భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జరుగుతున్న పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. మూడు నెలల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్ అండ్ బి ఈ.ఈ. వెంకటరమణ, డీ.ఈ. రాములు, ఏ ఈ, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల కోట్ల స్కాలర్షిప్‌ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

**రాష్ట్రంలోని విద్యారంగానికి కనీసం 15% బడ్జెట్ కేటాయించాలి.**

**విద్యారంగం సమస్యలపై వెంటనే రాష్ట్రం స్పందించాలి.**

**యువ వికాస్ అనే పతకం హామీ వరకే ముగిసింది**

**4 సమావేశాలు అయినప్పటికీ 5 వ సమావేశం లో నైనా ఈ పథకానికి మోక్షమున్నా లేదా**

**ఏబీవీపీ నారాయణపేట నగర శాఖ నుండి డిమాండ్.**




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 16 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలోనీ విద్యార్థులకు రావలసిన ?8,500 కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని మరియు మార్చి 20 నుండి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి కనీసం 15 శాతం బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని ఘాటుగా డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోకుండా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువులు కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న సుమారు ?8,500 కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్కాలర్షిప్‌లు విడుదల కాకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని విద్యారంగానికి ప్రాధాన్యం ఇవ్వాలని,లేకపోతే విద్యార్థుల తరపున ఎబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు... ఈ యొక్క ప్రెస్మీట్లో జిల్లా కన్వీనర్ నరేష్, ఇంతియాజ్, చరణ్, క్రాంతి మొదులగునవారు పాల్గొనడం జరిగింది..

# సమర్థవంతమైన సేవకున్ని ప్రతిపాదించండి

**- ఐక్యతతోనే కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ విజయం**

**- వనపర్తి డీసీసీ చీఫ్ శివసేన రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 16 (ప్రజాజ్యోతి):** గ్రామాలు, మండలాల్లో అధ్యక్షుల ఎంపికలో సమర్థవంతంగా సేవ చేసే కార్యకర్తలను ప్రతిపాదించాలని వనపర్తి డీసీసీ చీఫ్ శివసేన రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మండల, పట్టణ అధ్యక్షుల ఎన్నికలకు సంబంధించి నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో కార్యకర్తల అంకితభావంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో ఏఐసిసి, టిపిసిసి సూచనల మేరకు పార్టీ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఐక్యతతో పని చేసినప్పుడే సంపూర్ణ విజయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడే గ్రామంలో కీలక బాధ్యతలు నిర్వహించనున్నారని, భవిష్యత్తులో ఎన్నికల్లో నిర్ణయాధికారం కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, మున్సిపల్ చైర్మన్ నాగమణి, వైస్ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ బ్రహ్మాచారి, పాండు సాగర్, మండల అధ్యక్షుడు పరమేష్, మాజీ యూత్ ప్రెసిడెంట్ తులసిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నాబార్డ్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



**వనపర్తి ప్రతినిధి, మార్చి 16 (ప్రజాజ్యోతి):** మహిళలు వ్యవసాయం, వ్యాపారం, పారిశ్రామిక, ఉద్యోగ రంగాలలో ప్రతిభ కనబరుస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని మహబూబ్‌నగర్ క్లస్టర్ జిల్లా అభివృద్ధి మేనేజర్ మనోహర్ రెడ్డి కొనియాడారు. పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో నాబార్డ్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మంజుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మహబూబ్‌నగర్ క్లస్టర్ జిల్లా అభివృద్ధి మేనేజర్ మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వ్యవసాయం, వ్యాపారం, పారిశ్రామిక, ఉద్యోగ రంగాలలో ప్రతిభ కనబరుస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. చట్టసభలలో కూడా మహిళలు మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ హాజీరా బేగం మాట్లాడుతూ మహిళలు ఆత్మగౌరవంతో జీవిస్తూ ఉద్యమిత్వ లక్షణాలను పెంపొందించుకొని స్వయం సమృద్ధిని సాధించాలని కోరారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ మాట్లాడుతూ మహిళలు శక్తి స్వరూపిణులని, వారు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నమ్మ తామస్, సిడిపిఓ హజీరా బేగం, ఐసిడిఎస్ సుధా, సర్పంచ్ మంజులతో పాటు మహిళా రైతులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా సంఘ సభ్యులు కలిపి 20 మందిని నాబార్డ్ అధికారులు శాలువా కప్పి సన్మానించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# జయశంకర్ కాలనీ సైడ్ డ్రైనేజీ కాలువ పనులు

**కొల్లాపూర్ మార్చి 16 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మున్సిపల్ కేంద్రంలో జయశంకర్ కాలనీ సైడ్ డ్రైనేజీ కాలువ పైకప్పులను 10వ. వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ వార్డులోనీ సైడ్ డ్రైనేజీ కాలువను మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్స్ పరిశీలించారు. 10వ. వార్డు కి చెందిన పలువురు ప్రజలు జయశంకర్ కాలనీ ఏషియన్ డెమోన్ స్కూల్ పరిధిలోని సైడ్ డ్రైనేజ్ కాలువపై పైకప్పు వేసేందుకు వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ గారికి మరియు మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం గారికి అభ్యర్థన చేసిన నేపథ్యంలో వార్డ్ కౌన్సిలర్ బోరెల్లి మహేష్ మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ మన్యం గారితో కలసి సైడ్ డ్రైనేజీ కాలువనుపరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బోరెల్లి మహేష్ మాట్లాడుతూ, కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం గారికి మరియు వైస్ చైర్మన్ షేక్ రహీం పాషా గారి దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా వార్డు ప్రజల అభ్యర్థన సైడ్ డ్రైనేజీ కాలువపై పైకప్పు నిర్మాణం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.

కార్యక్రమంలో వార్డు ప్రజలు శివ ,నరేష్ గ, సుల్తాను, ఇటికెల రాము ,క్యాథరీన్ ,లూయిస్ మరియు ఆసియన్ డైమండ్ స్కూల్ స్టాఫ్,వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# గ్రామ అధ్యక్షుడే పార్టీకి కీలక కేంద్రం

**- సంస్థాగత వ్యవస్థ బలోపేతానికి అధిష్టానం నిర్ణయం: డిసిసి చీఫ్ శివసేన రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 16 (ప్రజాజ్యోతి):** భవిష్యత్తులో పార్టీ పదవుల కేటాయింపులో గ్రామ కమిటీ అధ్యక్షుల అభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వనపర్తి డిసిసి చీఫ్ శివసేన రెడ్డి తెలిపారు. గ్రామస్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేయడం కోసం అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలో మండల, పట్టణ అధ్యక్షుల కార్యవర్గ ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, డిసిసి చీఫ్ శివసేన రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి సేవలను ప్రశంసించారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే నాయకత్వాన్ని ఆదర్శంగా తీసుకుని కార్యకర్తలు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. రానున్న రోజుల్లో మండల అధ్యక్షుడు పార్టీకి కీలక పాత్ర పోషించనున్నారని తెలిపారు. గ్రామ, మండల, బూత్ స్థాయిలలో ఉండే పదవులు పార్టీ నిర్మాణంలో కీలకంగా మారనున్నాయని చెప్పారు. సమర్థవంతమైన నాయకులను ముందుకు తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సువర్ణ రవి, వైస్ చైర్మన్ రాధ, నాగరాజుగౌడ్, జింక రవి, రమేష్ ముదిరాజ్, మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బ్రహ్మాచారి, చంద్రమౌళి, పాండు సాగర్, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదల జోలికొస్తే ఎమ్మెల్యే ఆఫీసు ముందు ఆమరణ దీక్ష చేస్తా!

**భూముల దోపిడీకి ఎమ్మెల్యే క్యాంప్ ఆసీస్ నుండే కాంగ్రెస్ నాయకుల స్కెచ్!**
**ధన్వాడ మండలంలో మితిమీరి పోతున్న రెడ్డి కాంగ్రెస్ నాయకుల ఆగడాలు!**
**నారాయణపేటలో నడుస్తున్నది ప్రజా పాలనా? లేక రెడ్డీల పాలనా? కాంగ్రెస్ నాయకులపై ఎస్సీ,ఎస్టీ కమీషన్ కు పిర్యాదు చేస్తాం**
**బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 16 (ప్రజా జ్యోతి)**
నారాయణ పేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే పీఏ, కాంగ్రెస్ పార్టీ రెడ్డి దొరల ఆగడాలు శృతిమించిపోతున్నాయని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు.సోమవారం నారాయణ పేట పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధన్వాడ మండలం చీకర్ల గడ్డ తండాకు చెందిన ఎస్టీ గిరిజనులు గత 70 ఏండ్లుగా సర్వే నంబర్ 708లో 5-32 గుంటల భూమిని సాగు చేసుకుంటూ,పట్టా హక్కులు పొంది ఉన్నారని,ప్రస్తుతం రైతుల నుండి బలవంతంగా ఆ భూమిని లాక్కోవడానికి కొండాపూర్ గ్రామానికి చెందిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి,మాధవ రెడ్డి,మరికొంత మంది ఎమ్మెల్యే అనుచరులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ధన్వాడ మండలంలో ఎమ్మెల్యే అనుచరులు,కాంగ్రెస్ పార్టీ నాయకుల దౌర్జన్యాలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. న్యాయం కోసం బాధిత గిరిజన రైతులు ఎమ్మెల్యే బంగళాకు పోతే వాటాలు అడగడం అత్యంత దుర్మార్గమన్నారు. నారాయణ పేట నియోజకవర్గంలో ప్రజా పాలనా నడుస్తున్నదా? లేక రెడ్డిల పాలన నడుస్తున్నదా? అంటూ ప్రశ్నించారు.గిరిజన రైతుల భూముల జోలికొస్తే కాంగ్రెస్ ఎమ్మెల్యే కార్యాలయం ముందు బాధిత రైతుల కోసం ఆమరణదీక్ష కు సిద్ధమన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఎస్సీ ఎస్టీ కమీషన్,మానవ హక్కుల కమీషన్ కు పిర్యాదు చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అశోక్,అజయ్ కుమార్,వెంకటన్న ముదిరాజ్,శివ, బాధిత రైతులు సంజీవ్ నాయక్,బాలు నాయక్,పాండు నాయక్,గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం సొంత మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అన్యాయం

## గ్రామ సర్పంచ్ లేకుండా మహిళా సంఘం బిల్డింగ్ ముగ్గు ఎలా పోస్తారు

**వంగూర్ మార్చి 16 ( ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం లోని చౌదర్పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గోపాల చూడమని భర్త నరేందర్ ఎద్దుల నరేందర్ రెడ్డి కక్ష సాధింపు చేస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2007లో ప్రభుత్వం నిరుపేదలకు, ఇల్లు లేని వారికి రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇవ్వడం జరిగింది. అప్పుడు లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను చూపించి పట్టాలు ఇవ్వలేదు. అప్పటినుంచి ఇప్పటివరకు కొందరి ఇల్లు కట్టుకోగా మరికొందరు పరిస్థితులు బాగా లేక ఇంకా ఖాళీ స్థలాలు ఉన్నాయి. ఈ ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ఇస్తుందని ఇల్లు కట్టుకోవచ్చని సంతోషం వ్యక్తం చేస్తున్న తరుణంలో ఫిబ్రవరి 18 తారీఖున గ్రామసభ నిర్వహించి ఆ రోజున గ్రామపంచాయతీ దగ్గర మహిళా సంఘం బిల్డింగ్ రావడంతో దానికోసం గ్రామ సర్పంచ్ గోపాల చూడామణి ఉపసర్పంచ్ లవ కుమార్, గ్రామ కార్యదర్శి గంగారాం, అంగన్వాడీ ,మహిళా సంఘం వాళ్లు పరిధిలో గ్రామపంచాయతీ దగ్గరలో భూమి పూజ చేశారు. అనంతరం 23 తేదీన ఆ రెండు ఎకరాల ప్లాట్లలో జోగు అంజమ్మ అనే దళిత మహిళకు అప్పటి ప్రభుత్వం ఒక ప్లాటు మంజూరు చేయడం జరిగింది. ఆ ప్లాట్ లో ఆమె జెసిపి సహాయంతో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్లాటును సాఫ్ చేసుకున్నది. వెంటనే రాజకీయ కక్షతో మళ్లీ ఎద్దుల నరేందర్ రెడ్డి, ఎర్ర తిరుమలయ్య జోగు అంజమ్మ ప్లాట్ లలో మహిళా సంఘం బిల్డింగ్ లో గ్రామ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ గ్రామ సెక్రెటరీ ఎవరూ లేకుండా వాళ్ళ ఇష్టానుసారంగా ముగ్గు పోశారు. ఒకవేళ ఆ ప్లాట్ ప్రభుత్వం




అయినా జోగుఅంజమ్మకు గ్రామ సెక్రెటరీ నుండి ఎలాంటి నోటీసు ఇవ్వకుండా, బలవంతంగా ఎద్దుల నరేందర్ రెడ్డి ఎంపీ ఓ సహాయంతో పోలీస్ స్టేషన్లో వారి పైన పిటిషన్ ఇచ్చారు. వంగూరు ఎస్సై మహేష్ మమ్మల్ని పిలిపించి మీ దగ్గర ఏమైనా పేపర్లు ఉంటే తీసుకురామని అన్నారు. మా దగ్గర ఇలాంటి పేపర్లు లేవు అనడంతో మీరు ఆ ప్లాట్ దగ్గరికి రావద్దని చెప్పారు. మరి వారికి కూడా ఏమైనా పేపర్లు ఉంటే ఎస్ఐ గారికి సమర్పించాల్సిందిగా కోరుతున్నాము.అనంతరం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లడంతో , ఎమ్మెల్యే వంశీకృష్ణ ఎంపీడీవో మరియు ఎంపీ ఓ గారికి ఆదేశాలు ఇచ్చారు. వాటి గురించి సర్వే చేసి కాళీ ఉన్న ప్లాట్లలో మహిళా బిల్డింగ్ కట్టించమని ఎవరికీ అన్యాయం చేయకూడదని వారికి ఆదేశాలు ఇచ్చారు. కానీ ఎంపీడీవో మరియు ఎంపీ ఓ మాట వినకుండా గ్రామ సర్పంచ్ ఆ ప్లాటులో పనిని ప్రారంభించారు.ఒక సర్పంచ్ లేకుండా, ఉపసర్పంచ్ లేకుండా, గ్రామ కార్యదర్శి లేకుండా భూమి పూజ ఎలా చేస్తారు? చేయడానికి వాళ్ళు ఎవరు?

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం

మల్దకల్ మార్చి 16(ప్రజా జ్యోతి):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో సోమవారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పశు వైద్య అధికారిణి డా.ఉష గాలికుంటు వ్యాధి లక్షణాలు,నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ శిబిరంలో మొత్తం 54 గో జాతి పశు వులు,28 గేదెలకు టీకాలు వేశారు.పశు పోషకులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సర్పంచ్ సూచించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీ నరసింహ,వార్డు సభ్యులు,పశు వైద్య సిబ్బంది మధు,తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

**బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్**



**కొల్లాపూర్ మార్చి 16 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఉన్న విద్యార్థులకు విద్యారంగానికి విద్యార్థులకు పై చదువుల కొరకు పెండింగ్ స్కాలర్షిప్ అమలు చేయాలని బిఆర్ఎస్వి జిల్లా జిల్లా నాయకుడు డి శేఖర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం సమస్యల వలయం గా మారిందని, పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ 8,500 కోట్లు ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహారిస్తుంది . విద్యార్థులకు పెండింగ్ లో బకాయిలు ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తమ కోర్సులు పూర్తి చేసిన కళాశాలల యాజమాన్యాలు వారి సర్టిఫికెట్స్ ఇచ్చే పరిస్థితి లేదని విద్యార్థులకు పై చదువులు చదువ కోకుండా,ఉద్యోగాలకు వెళ్లకుండా మానసిక ఇబ్బందులకుగురైతున్నారని రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి 30% నిధులు అవసరం అని విద్యార్థశీగని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పిట్ట వెయ్యాలని అసెంబ్లీలో విద్యార్థుల పక్షణ మాట్లాడాలని ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధి కి కృషి చెయ్యాలని డిమాండ్ చేశారు

## గ్యాస్ కొరతపై సిపిఐ నిరసన

**వనపర్తి ప్రతినిధి, మార్చి 16 (ప్రజాజ్యోతి):**
దేశంలో వంట గ్యాస్ కొరత తీవ్రమై ప్రతి చోట ఖాళీ సిలిండర్లతో క్యూ లైన్లు కనిపిస్తున్నా గ్యాస్ కొరత లేదని కేంద్ర ప్రభుత్వం చెప్పడం దారుణమని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ విమర్శించారు. గుడ్డి ప్రభుత్వంలా వ్యవహరించకుండా కళ్లుతెరిచి ప్రజల ఇబ్బందులు గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వినూత్న నిరసన చేపట్టారు. ఇరాన్పై అమెరికా--ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ, దేశంలో గ్యాస్ కొరత లేదని కేంద్రం చెబుతున్న తీరుకు నిరసనగా కార్యకర్తలు కళ్లకు నల్ల గంతలు కట్టుకొని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పట్టణాలు, పల్లెల్లో గ్యాస్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్యాస్ బుక్ చేస్తే బుకింగ్ కావడం లేదని, ఏజెన్సీల వద్దకు వెళ్తే పొడవైన క్యూ లైన్లు కనిపిస్తున్నాయని చెప్పారు. గ్యాస్ దొరకకపోవడంతో చాలా కుటుంబాలు కట్టెలతో వంటలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, కొందరు ఎలక్ట్రిక్ స్టవ్‌లను కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. వంట చెరకు ధరలు కూడా పెరిగాయని అన్నారు. హోటళ్లు, మెస్‌లు, కళాశాల క్యాంటీన్లు, పలు వ్యాపార సముదాయాలు గ్యాస్ లేక మూతపడుతున్నాయని, కొన్ని చోట్ల టీ దుకాణాలు కూడా బంద్ అయ్యాయని చెప్పారు. ఇంతటి ఇబ్బందికర పరిస్థితి ఉన్నప్పటికీ గ్యాస్ కొరత లేదని కేంద్రం చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. ఇటీవల వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.60, వాణిజ్య సిలిండర్‌పై రూ.115 పెంచారని, ఆ ధరలకు కూడా సిలిండర్లు దొరకడం లేదని అన్నారు. యుద్ధం పేరుతో పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులు వారి భూభాగాలను ఆక్రమించి ముడి చమురు నిక్షేపాలను స్వాధీనం చేసుకోవడానికేనని విమర్శించారు. యుద్ధ ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నిరసనలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కన్వీనర్ జయమ్మ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం, డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ తదితరులు పాల్గొన్నారు.



# దేశ వ్యాప్తంగా పెరిగిన ఎల్పిజి గ్యాస్ ధరలు సిలిండర్ గ్యాస్ సరఫరాలో ప్రజలు సతమతమవుతున్నారు

**కొల్లాపూర్ మార్చి 16 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న ఎన్టీఆర్ చౌరస్తా దగ్గర సిపిఐ నాయకులు దేశవ్యాప్తంగా పెరిగిన ఎల్పిజి గ్యాస్ ధరలు సిలిండర్ గ్యాస్ సరఫరాలో గ్రామాలలో ప్రజలకు సిలిండర్లు అందుబాటులో లేవని అదేవిధంగా ఆకాశానికి అందుకున్న రేట్లు చూసి గ్రామాలలో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు సోమవారం రోజు కొల్లాపూర్ నియోజక వర్గంలో ఎన్టీఆర్ చివరస్త దగ్గర సిలిండర్ బండతో నిరసనలు వ్యక్తం చేసిన సిపిఐ నాయకులు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పెబ్బేటి విజయుడు హాజరై మాట్లాడుతూ. భారతదేశంలో గృహ అవసరాల గ్యాస్ ధరలు రూపాయల 60 కి పెరిగాయి మన దేశంలో పెట్రోల్ గ్యాసు కు కొరత లేదని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇస్తున్న ప్రకటనలు అబద్ధమని బయట పరిస్థితి చూస్తే తెలిపోతుంది గ్యాస్ సరఫరా తగ్గిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు హోటల్ మూతపడుతున్నాయి దీనికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగి పోవడమే కారణం గతంలో మనకు రష్యా నుంచి సబ్సిడీ ధరకు చౌకగా లభిస్తున్న చమరును అమరికతో వాణిజ్య ఒప్పందం కోసం కేంద్ర ప్రభుత్వం వదులుకున్నది రష్యా మాదిరిగానే డాలర్ కాకుండా ఇతర దేశాల కరెన్సీ తో మనకు చమరును అమ్ముతున్న ఇరాన్ సైతం అమెరికా ఇజ్రాయిల్ ఒత్తిడితో వదులుకున్నాం యుద్ధం విషయంలో కూడా ఆ దేశానికే పరోక్ష మద్దతు పలుకుతుంది మోడీ సర్కార్ ఫలితంగా గల్ఫ్ నుంచి గ్యాస్ రావడానికి ఇబ్బందులు పడుతున్నాం ఇది పూర్తిగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వ వైఫల్యమే కారణం



నెల రోజులపాటు రష్యా నుంచి కొనుగోలు చేసేందుకు అనుమతిస్తున్నామంటూ అమరిక ప్రకటించి భారతదేశ సర్వబోమాధికారాన్ని అవమానించింది గతంలో అలినోద్యమానికి రూపకర్తలమై ప్రపంచ వర్తమాన దేశాలకు ఆదర్శంగా నిలిచిన భారతదేశ విదేశాంగ విధానం ఇప్పుడు అమెరికా కళాశాలలో నడిచే దుస్థితి ఏర్పడడం అత్యంత విచారకరం

అటు సామ్రాజ్యవాదంక్ష పెట్రోల్ పై ఆధిపత్యం కోసం డోనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా అంతర్జాతీయ చట్టాలను దేశాల సర్వభౌమాధికారాలను ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తుంది ఐక్యరాజ్యసమితిని నిర్వీర్యం చేసింది అడ్డగోలుగా ఇతర దేశాలపై యుద్ధాలకు కాలు దూకుతుంది మనది మోదీ ప్రభుత్వం అమరికకు సాగిలపడి పరాదీనంగా మార్చేసి గ్యాస్ చమురు కష్టాలకు కారణమైంది ఈ నేపథ్యంలో అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఇరాన్పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ భారతదేశంలో మోడీ ప్రభుత్వ వైఫల్యాల కారణంగా పెరిగిన గ్యాస్ ధరలు నిరసిస్తూ ఈరోజు ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు మాట్లాడుతూ.

దేశవ్యాప్తంగా పెరిగిన శ్రీజూస్త్ర గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గిన గ్యాస్ సరఫరాతో ప్రజల సతమతమవుతున్నారు ఇందుకు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం మరియు కేంద్రంలోని మోడీ సర్కార్ విధాన వైఫల్యాలే కారణం ఇరాన్ నాయకత్వాన్ని మార్చాలని కోటిల నీటితో అమెరికా ఇజ్రాయిల్ ఆ దేశంపై ఫిబ్రవరి 28న ఏకపక్షంగా బాంబుల వర్షం కురిపింది ఇరాన్ తనపై జరిగిన దాడుల ప్రతిస్పందనగా దుబాయ్ ఖాతార్ తదితర గల్ఫ్ దేశాలలోని అమెరికా రాయబార కార్యాలయాలు సమరక్షేత్రాలపై గ్రోన్దాడులు చేస్తుంది అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా రెండవసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రపంచానికి తనకు తాను రారాజుగా భావిస్తున్నాడు అరుదైన ఖనిజాలు కలిగిన గ్రీన్ ల్యాండ్ ను తమ దేశంలో కలిసి పోవాలని హెచ్చరికలు జారీ చేశారు ప్రపంచంలో అత్యధిక చమరు నిక్షేపాలు కలిగిన దేశం వెనిజులా ఆ దేశంలో చమరుపై కన్నేసిన ట్రంపు వెనిజులా అధ్యక్షుడు నికోలాస్ మధురోను ఆయన సతీమణితో పాటు ఏకంగా అర్ధరాత్రి అపహరించి అమెరికాకు తరలించుకుపోయాడు ఇప్పుడు ఇరాన్ లో తనకు అనుకూల ప్రభుత్వం రావాలని అక్కడి పెట్రోల్ ని చేపల పై నియంత్రణ సాధించాలని యుద్ధం చేస్తున్నాడు ట్రంపు వారు మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి ఆరేంద్రమ్మ జిల్లా సమితి సభ్యులు కురుమయ్య కోడేరు మండల కార్యదర్శి కిరణ్ కుమార్ పెంట్లవెల్లి మండల కార్యదర్శి దేవ సహాయం కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి యూసుఫ్ మండల నాయకులు కృష్ణ శంకర్ తిరుపతయ్య వెంకటస్వామి రామకృష్ణ మల్లయ్య సత్యం దాము తదితరులు పాల్గొనడం జరిగింది

# పెంట్లవెల్లి మేరీ మాత హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ ప్రదర్శన... వివిధ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సందర్శన...

**కొల్లాపూర్ మార్చి 16 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి పట్టణంలోని మేరీ మాత హై స్కూల్ సోమవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు మేరీ మాత స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ వివిధ పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు తిలకించారు పెంట్లవెల్లి లోని వివిధ పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు మేరీమాత హై స్కూల్లో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ ను సందర్శించారు విద్యార్థులు ఎంతో అనుభవంతో తయారు చేయబడిన ఆ పరికరాలను రోబో పరికరాలను వివిధ రకాల పరిశోధన పరికరాలను ఏర్పాటు చేయగా వాటిని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తిలకించారు అదేవిధంగా పెంటవెల్లి గ్రామం సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో అనుభవంగా అద్భుతంగా ప్రదర్శన చేశారని వాటిని తిలికించి ఎంతో ఆనందపడ్డారు అన్నారు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు ఇలాంటి సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేయడం వల్లనే వారిలో ఉన్న నైపుణ్యత వెలుగులోకి వస్తుందని ఆమె అన్నారు విద్యార్థుల ప్రతిభ రానున్న కాలంలో సైన్టిస్లుగా



ఎదుగుతారని ఆమె ఆశ భావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరస్పాండెంట్ జోబి జోసెఫ్ సార్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో అద్భుతంగా ఏర్పాటు చేయడం జరిగింది

11

# రెండో రోజు కొనసాగిన జనాభా గణన శిక్షణ కార్యక్రమం

**- చార్జ్ ఆఫీసర్లపై కీలక బాధ్యతలు: ఏ.డి. రాజు**

**మహబూబ్‌నగర్, మార్చి 16 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జనాభా గణనకు సంబంధించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా జనాభా గణన డైరెక్టరేట్ కార్యాలయం ఏ.డి. రాజు మాట్లాడుతూ జనాభా గణన ప్రక్రియలో చార్జ్ ఆఫీసర్లది ప్రత్యేక పాత్ర అని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ల నియామకం, సూపర్వైజర్ల నియామకం, అలాగే హౌస్ లిస్టింగ్ బ్లాకుల నిర్మాణం వంటి బాధ్యతలను వారు పర్యవేక్షించాల్సి ఉంటుందని వివరించారు. ఇందుకు సంబంధించి సి.ఎం.ఎం.ఎస్ వెబ్‌సైట్‌లో సమాచారాన్ని ఎలా కేటాయించాలో టెక్నికల్ అంశాలను అధికారులకు వివరించారు. అదేవిధంగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానం గురించి కూడా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, ఆర్డీఓ నవీన్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్, శ్రీకాంత్ పాల్గొన్నారు. అన్ని మండలాల నుండి తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితర అధికారులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సెల్ పోన్ సైబర్ నేర వాళ్ల పట్ల జాగ్రత్త

**కొల్లాపూర్ మార్చి 16 ప్రజా జ్యోతి**

పెద్దకొత్తపల్లి మండల పరిధిలో ఉన్న చంద్రబండ తండా గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లింగాల బ్రాంచి వారిచే ఈ రోజు గ్రామ సర్పంచ్ కేళావత్ చిట్టి శంకర్ నాయక్ గారి అద్యక్షతన మరియు ఉప సర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గారుల ఆద్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన మరియు చైతన్య కార్యక్రమమును గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారి యన్ పాండు పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో అందరికీ స్మార్ట్ ఫోన్ కలిగి అందరికీ బ్యాంకులలో ఖాతాలు కలిగి పోన్ పే గూగుల్ పే ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్నారు. మన యొక్క పూర్తి వ్యక్తిగత సమాచారం మన ఖాత ద్వారా లింకై ఉన్నది. కావున సైబర్ నేర వాళ్లు మనకు పోన్ చేసి సమాచారం అడుగుతున్నారు. వారి పట్ల ఎంతో జాగ్రత్తగా ఉండాలనీ మరియు చాలామంది పిల్లలు ఆన్ లైన్ గేమ్ కు చెడు అలవాట్లకు ఆకర్షితులు అవుతున్నారు. కావున వారి పట్ల తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు వేణుగోపాల్ లక్ష్మణ్ నాయక్ రాంలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తొలగింపు కార్యక్రమం

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 16 (ప్రజా జ్యోతి)**

ప్లాస్టిక్ కాలుష్యం వల్ల ఏర్పడుతున్న పర్యావరణ సమస్యలను దృష్టిలో ఉంచుకొని, కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రజా స్థలాలు, కమ్యూనిటీ కేంద్రాలు మరియు అధికారిక లేదా సామాజిక కార్యక్రమాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (రాఖూ) తొలగింపు కార్యక్రమంను అమలు చేయడం అవసరమని పిసిబి నోడల్ ఆఫీసర్ సంగీతలక్ష్మి తెలిపారు. నారాయణపేట జిల్లాలోని కోస్గి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది స్థిరమైన జీవన విధానాలను ప్రోత్సహించి బాధ్యతాయుత వినియోగాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.





ఈ కార్యక్రమంలో భాగంగా సాధారణంగా ఉపయోగించే సింగిల్- యూజ్ ప్లాస్టిక్ వస్తువులను గుర్తించడం మొదటి దశ. ఉదాహరణకు ప్లాస్టిక్ నీటి బాటిళ్లు, డిస్పోజబుల్ గ్లాసులు మరియు ప్లేట్లు, ప్లాస్టిక్ కవర్లు, ప్యాకేజింగ్ పదార్థాలు, ప్లాస్టిక్ ఫోల్డర్లు, క్యారీ బ్యాగులు, స్ట్రాలు, కట్లరీ, బ్యానర్లు, అలంకరణ సామగ్రి వంటి వాటిని గుర్తించి జాబితా చేయాలి. వీటిని రోజువారీ వినియోగం, సందర్భానుసార వినియోగం, అవసరం లేని వినియోగం అనే వర్గాలుగా విభజించడం ద్వారా తొలగింపు చర్యలను సులభంగా ప్రణాళిక చేయవచ్చు.

సాధ్యమైనంత వరకు పర్యావరణానికి హానికరం కాని ప్రత్యామ్నాయాలను వినియోగించాలి. ప్లాస్టిక్ నీటి బాటిళ్ల స్థానంలో ఉక్కు లేదా గాజు బాటిళు ్ల, ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల స్థానంలో బట్ట లేదా కాగితపు సంచులు, ప్లాస్టిక్ ఫోల్డర్ల స్థానంలో బట్ట లేదా కాగితపు ఫోల్డర్లు, డిస్పోజబుల్ కట్లరీ స్థానంలో లోహం లేదా చెక్కతో తయారైన పరికరాలను ఉపయోగించవచ్చు. సమావేశాలు, సదస్సులు, వేడుకలు మరియు ప్రజా కార్యక్రమాలలో ప్లాస్టిక్ బాటిళ్లకు బదులుగా వాటర్ డిస్పెన్సర్లు, మళ్లీ ఉపయోగించగల గ్లాసులను ఏర్పాటు చేయాలి. ప్లాస్టిక్ బ్యానర్లకు బదులుగా బట్ట బ్యానర్లు, సహజ లేదా బయోడిగ్రేడబుల్ అలంకరణ వస్తువులను ఉపయోగించడం ఉత్తమం.

కొనుగోలు విధానాలలో కూడా మార్పులు అవసరం. ప్లాస్టిక్ ప్యాకేజింగ్ను తగ్గించడం. పెద్ద పరిమాణంలో కొనుగోలు చేయడం, రీసైకిల్ చేయగల లేదా కాంపోస్టబుల్ పదార్థాలతో తయారైన ఉత్పత్తులను ఎంపిక చేయడం ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించవచ్చు. ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం విజయానికి అత్యంత ముఖ్యమైన అంశం.

సంస్థలు, కార్యక్రమ నిర్వాహకులు స్పష్టమైన దశలు, కాలపట్టికతో కూడిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలి. మళ్లీ ఉపయోగించగల బాటిళ్లు, సంచులు తీసుకెళ్లడం, అవసరం లేని ప్లాస్టిక్ ప్యాకేజింగ్ను నిరాకరించడం, ఇతరులకు అవగాహన కల్పించడం వంటి చర్యలను పాటించేందుకు స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయడం ద్వారా దీని ప్రభావం మరింత బలపడుతుంది.

సింగిల్-యూజ్ ప్లాఫ్టిక్ తొలగింపు కార్యక్రమాన్ని ఎక్కడైనా. ఏ సందర్భంలోనైనా అమలు చేయడం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను గణనీయంగా తగ్గించవచ్చు. ఇది ప్రకృతి పరిరక్షణకు, వనరుల సంరక్షణకు, పర్యావరణ బాధ్యతతో కూడిన సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది.

## పెంచిన వంట గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి



**కల్వకుర్తి మార్చ్ 16 (ప్రజా జ్యోతి)**

కల్వకుర్తి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ఉదయం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన వంట గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పులిజాల పరశురాములు మాట్లాడుతూ యుద్ధం వలన వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి గ్యాస్ సిలిండర్ దొరకడం లేదు. యుద్ధం పేరుతో నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచారు. ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగే ధరలను అదుపు చేసి యుద్ధాన్ని ఆపేయాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ అనితకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి దార దాసు, సిపిఐ మండల నాయకులు నేరటి రాజు, వడ్డేమాన్ యేసు, శివుడు, వానరాశి శివ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక



**కల్వకుర్తి, మార్చ్ 16 (ప్రజా జ్యోతి):**

ఊరుకొండ మండల పరిధిలోని మాదారం గ్రామం లో శివపార్వతి సీతారామాంజనేయ దేవాలయ నూతన శ్రీరామనమే ఉత్సవ కమిటీని సోమవారం గ్రామస్తుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా పాపిశెట్టి చంద్రమోహన్, తో పాటు 22 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామనవమిక్కి బ్రహ్మోత్సవాలు రాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా అందరం కలిసి నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. గ్రామస్తులు అందరి అభిప్రాయ మేరకు నాకు ఈ అవకాశం కల్పించినందుకు గ్రామ ప్రజలకు అందరికీ ఎల్లవేళల రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్,రాములు, రాజేందర్ గౌడ్, వీరారెడ్డి, ప్రేమ్, హుస్సేన్,బోలగం, దివాకర్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి మల్లయ్య, కిష్టయ్య, ఈశ్వరయ్య, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా ఏకకాలంలో ఇవ్వాలి

**అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి డిమాండ్**




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 16( ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం రైతం గానికియాసంగి సీజన్ కు సంబంధించిన రైతు భరోసా రూపాయలను ఏకకాలంలో రైతులకు చెల్లించాలని, రైతులు పండించిన పంటలకు మక్కా జొన్న, ఎర్రజొన్న ,చెరుకు పంటలకు కనీసం మద్దతు ధరలను అమలు చేయాలనె డిమాండ్ తో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో శ్రీధర్ గారికి వినతిపత్రం ఇవ్వడం అయినది ఈ సందర్భంగా అఖిలభారత రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ రైతాంగం బ్రతుకులు దినదిన గండంగా మారుతున్నాయి. ప్రభుత్వాలు సకాలంలో స్పందించడంలో విఫలమవుతున్నాయి. దీనివల్ల రైతాంగం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం సీజన్ ముగిసి యాసంగి (రబీ )సీజన్ అర్థకాలం పూర్తయిపోయింది రైతులు అనేక ఇబ్బందులకు గురవుతూ విత్తనాలు, ఎరువులు ,ట్రాక్టర్ బాడుగలు, నాట్లు తదితర వ్యవసాయ ఖర్చుల నిమిత్తం పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టుటకై ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అధిక వడ్డీలకు తీసుకువచ్చి పెట్టుకుంటారు. ప్రభుత్వం రైతు భరోసా సకాలంలో ఇవ్వకపోవడంతో రాష్ట్ర రైతాంగం అప్పుల పాలై తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి ప్రతి సీజన్ కు సంబంధించి రైతు భరోసా రూపాయలను సకాలంలో వేయడం అత్యంత అవసరం ప్రస్తుతానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా డబ్బులను విడతల వారీగా విడుదల చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. తమరు ప్రకటించిన విడతలు పూర్తి కావడానికి పుణ్యకాలం గడిచి మళ్ళీ వానాకాలం సీజన్ మొదలవుతుందన్నారు. మూలిగె నక్కపై తాటికాయ పడ్డట్టు రైతాంగానికి ఊపిరి సలుపుపోకుండా పెట్టుబడులు పెట్టి గిట్టుబాటు ధర రాక ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు మద్దతు లేక ప్రస్తుత మార్కెట్లో దళారులదే రాజ్యమైపోతుంది. కేంద్ర వ్యవసాయ ధరల నిర్ణయ కమిషన్ కేవలం ధరలు నిర్ణయించి చేతులు దులుపుకోవడం వరకే పరిమితం అవుతుంది. అమలు చేయడానికి సరిపడిన యంత్రాంగం లేకపోవడం వల్ల రైతాంగం భారీ నష్టాలకు గురవుతున్నారు అన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను సకాలంలో చెల్లించి రైతాంకాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేస్ )జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి, కృష్ణయ్య, సహాయ కార్యదర్శి కొండ నర్సింలు, బి నారాయణ, బాలకృష్ణ, ఏ రాములు, సిరి దస్తప్ప, ఎడ్ల రాజు ఏఐకెపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, జిల్లా సహాయ కార్యదర్శి హాజీ, పాల్గొన్నారు.



## వృద్ధులకు అన్నదానం

**కల్వకుర్తి,మార్చ్ 16 (ప్రజా జ్యోతి):**

సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో సోమవారం వృద్ధులకు, ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగుల సహాయకులకు దాదాపు 200 మందికి అన్నదానం చేశారు. లయన్స్ క్లబ్ కల్వకుర్తి కార్యదర్శి కూతురు, కుమారుని పుట్టినరోజు సందర్భంగా సామాజిక సేవ చేపట్టామని క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్ తెలిపారు. రాబోయే రోజులు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని కార్యదర్శి కల్మచర్ల గోపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుబ్బ కిషన్, బీచని బాలకృష్ణ,దారమని గణేష్, జూలూరు ప్రకాష్, రిటైర్డ్ ఎంఈఓ కృష్ణయ్య తదితులున్నారు.



# మున్సిపాలిటీలో స్థలాలు అభివృద్ధి కోసమా... కబ్జాల కోసమా...

**బిజెపి పార్టీ జిల్లా నాయకులు తమటం సాయి కృష్ణ గౌడ్**



**కొల్లాపూర్ మార్చి 16 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా ఉన్నటువంటి డబ్బాలను తొలగించి అదే లైన్ లో మెయిన్ రోడ్డు దగ్గర ఉన్న హోటల్స్ ముట్టుకోలేదు ఎందుకు,ఇప్పుడు మళ్లీ ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా ముగ్గులు పోస్తున్నారు ఆ ముగ్గులు పోసిన తర్వాత మిగతా ఖాళీ స్థలాలు కబ్జాలకు గురికావా అని తమటం సాయి కృష్ణ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గతంలో మెయిన్ రోడ్డు దగ్గర ఆర్డిఓ ఆఫీస్ పక్కన టాయిలెట్స్ కట్టి ఓపెన్ చేయకుండానే కూలగొట్టారు ప్రజా సొమ్మును దుర్వినియోగం చేశారు,ఇప్పుడు మళ్లీ ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా ఆర్డీవో ఆఫీస్ చుట్టుపక్కల అక్రమంగా ఉన్నటువంటి డబ్బాలను హోటలను తొలగించి ఆ చౌరస్తాను.విశాలంగా చేస్తే ప్రజలకు వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా సులువుగా ఉంటుందని వివరించారు.కొల్లాపూర్ బస్టాండ్ నుంచి పెంట్లవెల్లి రోడ్డుకు వెళ్లే వాహనాలు ఆర్డిఓ ఆఫీస్ దగ్గర వరకు ఎవరి రూట్లో వాళ్లు వెళ్తున్నారు వస్తున్నారు. కానీ ఆర్డీవో ఆఫీస్ దగ్గరికి వచ్చే వరకు పెంట్లవెల్లి నుంచి వచ్చే వాహనదారులు అదే లైన్ కొల్లాపూర్ నుంచి పెంట్లవెల్లి కి పోయే వాహనదారులు అదే లైన్ వస్తున్నందుకు ప్రజలకు ఇబ్బందులుగా ఉంది అని మాట్లాడారు,ఆర్డిఓ చౌరస్తాలో విశాలంగా చేస్తే ఎవరి రూట్లో వాళ్లు వెళ్లడానికి సులువుగా ఉంటుంది ఇది అభివృద్ధి అంటే అలా చేయకుండా తోతూ మంత్రంగా వ్యవహరించాలని చూస్తున్న ప్రభుత్వానికి ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ డిమాండ్. అనంతరం చూద్దాం ఆ చౌరస్తాను విశాలంగా చేస్తారా లేదా ఉన్న స్థలాలను అక్రమంగా కబ్జాలు చేస్తారా అనే విషయపైన వేచి చూద్దాం. కార్యక్రమంలో.బిజెపి పార్టీ జిల్లా నాయకులు తమటం సాయి కృష్ణ గౌడ్ నాయక్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# డొమెస్టిక్ సిలిండర్ల అక్రమ వినియోగంపై దాడులు

**- 40 కేసులు నమోదు -- 53 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం**



**మహబూబ్‌నగర్, మార్చి 16 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లాలో పౌర సరఫరాల శాఖ అధికారులు, పోలీసు శాఖ ఎస్ఐలు, సీఐలతో కలిసి ఏర్పాటు చేసిన సంయుక్త బృందాలు సోమవారం బాలానగర్, నవాబ్‌పేట మండలాల్లో రెస్టారెంట్లు, హోటళ్లు మరియు వాణిజ్య సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి.

ఈ తనిఖీల్లో భాగంగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్న సంస్థలపై 22 కేసులు నమోదు చేసి 29 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా హన్వాడ, గండీడ్, మహమ్మదాబాద్ మండలాల్లో కూడా పౌర సరఫరాల శాఖ మరియు పోలీసు శాఖ అధికారులు దాడులు నిర్వహించి 18 కేసులు నమోదు చేసి అక్రమంగా వినియోగిస్తున్న 24 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలో గృహ అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని స్పష్టం చేసిన ఆయన, సోషల్ మీడియా మరియు వాట్సాప్‌లో ప్రచారం జరుగుతున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు. గ్యాస్ సిలిండర్లను గ్యాస్ డీలర్ల వద్ద ఆన్‌లైన్ లేదా వాట్సాప్ ద్వారా బుక్ చేసుకోవాలని తెలిపారు.

# ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ క్యాంప్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**- మూల్యాంకనం పారదర్శకంగా, సమయానికి పూర్తి చేయాలి : అధికారులకు ఆదేశం**

**మహబూబ్‌నగర్, మార్చి 16 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ క్యాంపును జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సమాధాన పత్రాల మూల్యాంకనం జరుగుతున్న విధానాన్ని ఆమె పరిశీలించారు. మూల్యాంకనం పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వాల్యుయేషన్ క్యాంపులో పనిచేస్తున్న అధ్యాపకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అలాగే సమాధాన పత్రాల మూల్యాంకనంలో నిష్పాక్షికత పాటించాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా పేపర్లను మూల్యాంకనం చేయాలని అధ్యాపకులకు సూచించారు.



ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు, క్యాంపు ఇన్‌చార్జ్‌లు, వాల్యుయేషన్‌లో పాల్గొంటున్న అధ్యాపకులు పాల్గొన్నారు.

# పేద ప్రజల దాహార్తిని తీర్చేందుకే అంబలి కేంద్రం ఏర్పాటు

**మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆర్యవైశ్య మహాసభ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ఏర్పాటు**

**కల్వకుర్తి, మార్చ్ 16 (ప్రజా జ్యోతి):**

వేసవి ఎండల దృశ్య పేద ప్రజల దాహార్తిని తీర్చేందుకే అంబలి కేంద్రం ఏర్పాటు చేశామని మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. సోమవారం కల్వకుర్తి ఆర్టీసీ బస్టాండులో ఆర్యవైశ్య మహాసభ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సమయుక్త ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొని అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవికాలంలో దూరప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు దాహార్తిని తీర్చడం కోసం అంబలి కేంద్రం చేసిన ఆర్యవైశ్య సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ వారికి బాసటగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి డైరెక్టర్ గంప వెంకటేష్, పాపిశెట్టి రాము, గంధం ప్రసాద్, దాచేపల్లి శ్రీనివాసులు, సూర్య ప్రకాష్ రావు, మధు, మనోహర్ రెడ్డి, దారముని గణేష్, పూరి రమేష్, సుశీల ఈశ్వరయ్య, వెంకటయ్య, పూలే నరేష్,శ్రీనివాసులు, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**- 165 వినతులు స్వీకరణ**

**- సమస్యలు సత్వరం పరిష్కరించాలి: కలెక్టర్**

**మహబూబ్‌నగర్, మార్చి 16 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిశీలించి పెండింగ్‌లో ఉంచకుండా సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 165 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌కు విన్నవించారు.

జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను శ్రద్ధగా విని సంబంధిత అధికారులతో మాట్లాడి ఫిర్యాదులను ఎండార్స్ చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ సీఎం కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులు, ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు అందిన పెండింగ్ ఫిర్యాదులను శాఖల వారీగా సమీక్షించినట్లు తెలిపారు. మూడు నెలలకు



మించి పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గత ప్రజావాణి సమావేశంలో కూడా జిల్లా కలెక్టర్ సమీక్షించి ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, ఆర్డీఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భద్రత కోసం హెల్ప్‌లైన్ పోస్టర్ల ఆవిష్కరణ

**- ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రారంభం**

మహబూబ్‌నగర్, మార్చి 16 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన హెల్ప్‌లైన్ నంబర్ల పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి ఎస్. జరీనా బేగం మాట్లాడుతూ మహిళలు, పిల్లలు అత్యవసర పరిస్థితుల్లో సహాయం పొందేందుకు ఉపయోగపడే హెల్ప్‌లైన్ నంబర్లను పోస్టర్ల రూపంలో రూపొందించినట్లు తెలిపారు. ఈ పోస్టర్లను జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రదేశాల్లో ప్రదర్శించి ప్రజలకు హెల్ప్‌లైన్ నంబర్ల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.



# నిందితులకు కఠిన శిక్షలు - కృషి చేసిన అధికారులకు ఎస్పీ సన్మానం

## - పోక్సో, రాబరీ, అత్యాచార కేసుల్లో బలమైన సాక్ష్యాధారాలతో తీర్పులు

మహబూబ్‌నగర్, మార్చి 16 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఇటీవల మూడు పోక్సో కేసులు, ఒక రాబరీ కేసు మరియు ఒక అత్యాచార కేసులో నిందితులకు కోర్టు ద్వారా కఠిన శిక్షలు విధింపజేయడంలో కీలక పాత్ర పోషించిన అధికారులు, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ దరావత్ జానకి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సన్మానించారు. ఎస్పీ కార్యాలయం ఛాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వారికి శాలువాలు కప్పి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కేసుల విచారణలో భాగంగా మూడు పోక్సో కేసుల్లో ఒక కేసులో నిందితుడికి జీవిత ఖైదు కఠిన కారాగార శిక్ష, మరో కేసులో 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, మరొక కేసులో ఒక సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ కుమార్ రెడ్డి, స్పెషల్ పీపీ ఎం. జాన్, అసిస్టెంట్ పీపీ విశ్వరేఖలను ఎస్పీ సన్మానించారు. అలాగే కేసుల దర్యాప్తులో కృషి చేసిన ఏఎస్‌ఐలు బాలకృష్ణ, నర్సిములు, హెడ్ కానిస్టేబుల్ రాములు, పీసీలు కృష్ణ, రహీం, శంకర్, యాదయ్య, రాజేశ్వర్, నర్సింలు, విజయకుమార్ మరియు హోంగార్డ్



నరసింహులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో పోలీసులు సేకరించిన బలమైన సాక్ష్యాధారాలు, న్యాయశాఖ అధికారుల సమర్థమైన వాదనల వల్ల నిందితులకు కఠిన శిక్షలు పడటం సాధ్యమైందని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్, న్యాయశాఖలు సమన్వయంతో పనిచేయడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్‌బి రత్నం, డీసీఆర్‌బీ డీఎస్పీ డి. రమణారెడ్డి, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ నర్సింలు, పోలీసు న్యాయ సలహాదారు విశ్వేశ్వర్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించండి



## మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్

### రాయల్ ఫంక్షన్ హాల్ సీజ్ చేసిన అధికారులు

కల్వకుర్తి, మార్చ్ 16 (ప్రజా జ్యోతి):

సకాలంలో పన్నులు చెల్లించి కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలో ఆస్తి పన్ను బకాయిదారుల ఆటలు ఇక సాగవు. పన్నుల వసూలుపై మున్సిపల్ అధికారులు యుద్ధం ప్రకటించారు. నోటీసులు ఇచ్చినా మొండికేస్తున్న వారిపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా పట్టణంలోని కుర్మిద్ద రోడ్డులో ఉన్న రాయల్ ఫంక్షన్ హాల్‌ను అధికారులు సీజ్ చేసి షాక్ ఇచ్చారు.

నోటీసుల కాలం ముగిసింది.. ఇక యాక్షనే!

పట్టణ అభివృద్ధికి కీలకమైన ఆస్తి పన్నును చెల్లించడంలో కొందరు యజమానులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మున్సిపల్ కమిషనర్ ఆగ్రహం వ్యక్తం



చేశారు. ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినా స్పందించని వారి జాబితాను సిద్ధం చేశామని, ఇకపై ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే గృహాలకు, వ్యాపార సముదాయాలకు తాళాలు వేస్తామని స్పష్టం చేశారు.

నీటి కనెక్షన్ల తొలగింపు

కేవలం సీజింగ్‌లకే పరిమితం కాకుండా, మొండి బకాయిదారులు నివసిస్తున్న గృహాలకు సంబంధించిన నీటి కుళాయి కనెక్షన్లను తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించారు. చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకోవాలంటే వెంటనే పన్నులు చెల్లించాలని సూచించారు.

పట్టణ అభివృద్ధిలో పన్నుల పాత్ర కీలకం. వ్యాపారస్తులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలి. ఆస్తి పన్ను, కుళాయి పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ ప్రగతికి ప్రతి ఒక్కరూ సహకరించాలి. మొండిగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

# యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**వనపర్తి ప్రతినిధి, మార్చి 16 (ప్రజాజ్యోతి):**

రక్తం లేక ఎవరు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు పేర్కొన్నారు. యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖిల్లా గణపురం గ్రామపంచాయతీ ఆవరణంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామ సెక్రటరీ రవితేజ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ద్వారా ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. గ్రామ యువకులు, మహిళలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు, క్యాన్సర్, డయాలసిస్, రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు రక్తం అవసరం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అందుకే ఎవరూ రక్తం లేక ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో శిబిరం నిర్వహించినట్లు చెప్పారు. శిబిరంలో మొత్తం 35 యూనిట్ల రక్తాన్ని సేకరించి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో ఆగారం ప్రకాష్, గోనెల నాగేష్, లింగస్వామి, కొరిగెల శంకర్, బెస్త శ్రీను, గోవింద్, నరేందర్, వెంకటేష్, గ్రామ యువకులు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.



# డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన చైర్మన్,కౌన్సిలర్

### పట్టణ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాం



**వడ్డేపల్లి మార్చి 16(ప్రజా జ్యోతి):**

వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రమైన 4వ,వార్డు (ఇంద్రనగర్),7వ,వార్డు (జమ్మలమడుగు) లలో డ్రైనేజీ పనులను మాజీ జడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు ఆదేశాలతో మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ ,కౌన్సిలర్ విజయభాస్కర్ స్వయంగా పరిశీలిస్తూ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలను తెలుసుకుని,వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడం మున్సిపాలిటీ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని వారు తెలిపారు.

# నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 16 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట మండలం మేకహనుమాన్ తాండ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్, మండల అధ్యక్షుడు రాంపురం శివారెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామపంచాయతీకి సొంత భవనాన్ని కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవ రెడ్డి , సర్పంచ్ శ్రీధర్, నాయకులు, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# మందిపల్లిలో పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానం

**ధన్వాడ మార్చి 16 ( ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా ధన్వాడ మండలంలోని మంది పల్లి గ్రామంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని సోమవారం సన్మానించారు గ్రామ సర్పంచ్ సురేందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి జ్యోతి కలిసి పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలు కప్పి గౌరవించి నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను అందజేశారు

ఈ సందర్భంగా సర్పంచ్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని వారి కృషి వల్లే గ్రామం శుభ్రంగా ఉంటుందని కొనియాడారు

కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్ వార్డు సభ్యులు అరుణ యశోద రామకృష్ణారెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు

